క్లుప్తంగా

భగవద్గీత చదవాలి



సుభాష్‌నగర్: ప్రతి ఒక్కరూ భగవద్గీత చదవాలని మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మంచాల జ్ఞానేందర్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని వినాయక్‌నగర్ హనుమాన్ జంక్షన్ వద్ద ఆలయంలో హనుమాన్ దీక్ష పీఠాధిపతి దుర్గాప్రసాద్‌కు ఆయన భగవద్గీతను అందజేశారు. బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ,మంచాల శ్రీలక్ష్మి, మంచాల హరిణి,మంచాల శరణ్య పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

నిజామాబాద్‌నాగారం: నగరంలో కొన్ని రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. సంస్థ గౌరవ అధ్యక్షుడు మద్ది గంగాధర్, కాసుల సాయితేజ, మయూర్, జయదేవ్, మూడో ఠాణా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలి



మోపాల్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న విశ్వరూప మహాసభకు మాదిగ, ఉప కులాలు హాజరై విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు రొడ్డ ప్రవీణ్ కోరారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని మంచిప్పలో మాదిగ కులస్తులతో సమావేశం నిర్వహించారు. అనంతరం విశ్వరూప మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు కె జైపాల్ మాదిగ, గణేష్ మాదిగ, సంగయ్య, సాగర్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



సిరికొండ: ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మండల వైద్యాధికారి అరవింద్ సూచించారు. మండల కేంద్రంతో పాటు న్యావనంది, రావుట్ల, జగదాంబ తండాలో ఫ్రైడే డ్రైడేలో భాగంగా మురికి నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించారు. దోమలు వృద్ధి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



సిరికొండ: మండలంలోని న్యావనంది, నారాయణపల్లెలో సిరికొండ రైతు చైతన్య రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. నాబార్డు సహకారంతో నాబ్కాన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎఫ్‌పీవో పరిధిలో కొనుగోలు కేంద్రం ప్రారంభించుకోవడం రైతులకు ఎంతో ఉపయోగకరమని ఉమ్మడి జిల్లా నాబ్కాన్స్ కోఆర్డినేటర్ థామస్ మోడీ తెలిపారు. ఎఫ్‌పీవో చైర్మన్ కొడిగెల శ్రీనివాస్, ఏఈవో సతీష్, డైరెక్టర్లు నరేందర్, నరేష్, సీఈవో రవిశంకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



డిచ్‌పల్లి: మండలంలోని కొరట్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ నుంచి శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో చెమ్మట్టి రాకేశ్, మర్కంటి శ్రీనివాస్, సూరసాని పండరి, ఎర్రం గంగాధర్, నాయకులు డాక్టర్ జాహుర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మితే మునుగుతాం

రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



కొరట్‌పల్లిలో బోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి



ప్రచారంలో పాల్గొన్న గ్రామస్తులు

డిచ్‌పల్లి: కాంగ్రెస్ పార్టీని నమ్మితే నిండా మునుగుతామని బీఆర్ఎస్ రూరల్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దళితబంధు తీసేస్తారని ఆరోపించారు. డిచ్‌పల్లి మండలం కొరట్‌పల్లి, కొరట్‌పల్లి తండా, సుద్దులం, లింగసముద్రం, మిట్టపల్లి తండా, సాంపల్లి, సాంపల్లి తండా, సుద్దపల్లి, దేవుపల్లి, దేవనగర్, అమృతాపూర్ ఒడ్డెర కాలనీ గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే బాజిరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. బాజిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ జూటా మాటలు నమ్మవద్దని, ఆరు గ్యారంటీలు వచ్చి మోసమన్నారు. ఢిల్లీ పార్టీల చేతిలో రాష్ట్ర భవిష్యత్తు పెట్టొద్దన్నారు. దేశంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపిన సీఎం కేసీఆర్ పాలనను పోగొట్టుకోవద్దని సూచించారు. తనను రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజల్లో ఉండి అభివృద్ధి చేశానన్నారు. డిసెంబర్‌లో అధికారంలోకి రాగానే గత యాసంగిలో పంట నష్టపోయిన వారికి పరిహారం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్ మాట్లాడుతూ.. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కల్లిబొల్లి మాటల మాయలో పడొద్దన్నారు. 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు లక్ష్మీనర్సయ్య, సొసైటీ చైర్మన్లు గజవాడ జైపాల్, తారాచంద్, కృష్ణ, పద్మారావు, సాయిలు, నర్సయ్య, సర్పంచులు శ్రీజ, అరుణ, వెంకటేష్, నీల, జగదీష్, మోహన్‌రెడ్డి, ఖతిజ, ఎంపీటీసీలు గోదావరి, భీక్యా నాయక్, సాయిలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు

నిజామాబాద్ రూరల్: బీఆర్ఎస్ పార్టీ పదేళ్లుగా చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను చూసి స్వచ్ఛందగా పార్టీలో చేరుతున్నారని బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. శుక్రవారం రూరల్ మండల పరిధిలోని గుండారం సొసైటీ డైరెక్టర్లు గంగారెడ్డి, జగంపల్లి రాజేశ్వర్, పోశెట్టి బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బాజిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. నుడా డైరెక్టర్ ముస్కె సంతోష్, సింగిల్ విండో చెర్మన్ శ్రీధర్ పాల్గొన్నారు.

చేసిన అభివృద్ధే గెలిపిస్తుంది





నామినేషన్ వేయడానికి కారులో వెళ్తున్న ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే బిగాల.. ర్యాలీలో పాల్గొన్న నాయకులు

- ఎమ్మెల్సీ కవిత
- రెండో సెట్ నామినేషన్ దాఖలు చేసిన బిగాల గణేశ్‌గుప్తా
- కారు డ్రైవ్ చేస్తూ తీసుకెళ్లిన ఎమ్మెల్సీ

నిజామాబాద్‌నాగారం :అర్బన్ నియోజకవర్గ పరిధిలో తొమ్మిదేళ్లుగా ఏళ్లుగా చేసిన అభివృద్ధే బిగాల గణేశ్ గుప్తాకు హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తుందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా రెండో నామినేషన్ దాఖలు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శుక్రవారం నగరంలోని ఎమ్మెల్యే ఇంటినుంచి తనకు సెంటిమెంట్‌గా ఉన్న అంబాసిడర్ కారులో ర్యాలీగా బయలుదేరారు. ఎమ్మెల్సీ కవిత కారును డ్రైవింగ్ చేయగా, పక్కన ఎమ్మెల్యే బిగాల విజయసంకేతం చూపిస్తూ ముందుకు కదిలారు. ఎమ్మెల్యే నివాసం నుంచి రిట్నరింగ్ అధికారి కార్యాలయం వరకు అంబాసిడర్ కారు నడిపి ఎమ్మెల్సీ కవిత కా ర్యకర్తల్లో ఉత్సాహం నింపారు. అనంతరం రిట్నరింగ్ కార్యాలయంలోకి వెళ్లి అధికారి మంద మకరందుకు ఎమ్మెల్యే బిగాల రెండో నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు ఇంట్లో ఎమ్మెల్సీ కవిత ఎమ్మెల్యే బిగాల నుదిటిపై విజయతిలకం దిద్దారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ప్రజల ఆదరణతో బిగాల గెలుపు ఖాయమన్నారు. బీఆర్ఎస్ పార్టీ మానవతా దృక్పథాన్ని గుర్తించాలని, హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్‌కు రికార్డు దక్కుతుందన్నారు. మేయర్ దండునీతూకిరణ్, మాజీ మేయర్ ఆకుల సుజాత, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కారు తనిఖీ

నిజామాబాద్ నాగారం : ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలోని అర్సపల్లి చౌరస్తా ప్రాంతంలో పర్యటిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే శ్రీ గణేశ్ గుప్తా ప్రయాణిస్తున్న కారును మరోసారి ఎన్నికల కమిషన్ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కారు దిగిన ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా అధికారులకు సహకరించారు.



ప్రజల మద్దతు కమలం గుర్తుకే..



ప్రచారం నిర్వహిస్తున్న ధన్‌పాల్ సూర్యనారాయణ

- బీజేపీ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా

సుభాష్‌నగర్: నగరంలోని ప్రజలంతా కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని భరోసానిస్తున్నారని బీజేపీ అర్బన్ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం అర్బన్ నియోజకవర్గంలోని 21వ డివిజన్ ఎల్లమ్మగుట్టలో ధన్‌పాల్ కరపత్రాలు పంచుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమల్జేస్తూ, అందరి మనస్సులను గెలుచుకుందన్నారు. రాష్ట్రంలో కూడా ప్రజలు బీజేపీకి ఓటేస్తే ప్రజానుకూల పథకాలను ప్రవేశపెడుతుందని తెలిపారు. అన్ని పార్టీలకు అవకాశమిచ్చిన నగర ప్రజలు.. ఒకసారి బీజేపీకి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తన ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేశానని, భవిష్యత్‌లో కూడా చేపడుతానని పేర్కొన్నారు. కుల, మతాలకతీతంగా సేవా కార్యక్రమాలు చేపట్టానని గుర్తుచేశారు. కార్యక్రమంలో 21వ డివిజన్ ఇన్‌చార్జి దొంతుల రవి, కార్పొరేటర్లు, నాయకులు న్యాలం రాజు, పంచరెడ్డి లావణ్య లింగం, పంచరెడ్డి ప్రవళిక, గోపిడి స్రవంతిరెడ్డి, బీఆర్ శివప్రసాద్, ఖైసర్, బిట్టు, రాజేందర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మద్దతుగా తీర్మానం హర్షణీయం



జక్రాన్‌పల్లి: మండలంలోని మాదాపూర్‌లో బీఆర్ఎస్ మద్దతుగా ముదిరాజ్ సంఘ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేయడం హర్షణీయమని ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ అన్నారు. శుక్రవారం మాదాపూర్‌లో తీర్మాన ప్రతిని జగన్‌కు అందజేశారు. ఆయన సమక్షంలో 50 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. అనంతరం పుప్పాలపల్లిలో పార్టీ కార్యాలయాన్ని బాజిరెడ్డి జగన్ ప్రారంభించారు. ఎంపీపీ కుంచాల విమల రాజు, సర్పంచ్‌లు దావుల పోసాని, లింగన్న, ఎంపీటీసీలు అంకం లక్ష్మీ ప్రకాశ్, మాజీ ఎంపీపీ మైదం రాజన్న, అప్పాల అరుణ్, సంతోష్, చింత మహేష్, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి నామినేషన్‌కు వెళ్లిన నాయకులు

ఇందల్వాయి: కామారెడ్డిలో టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం తరలివెళ్లారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నవీన్‌గౌడ్, మొప్ప గంగారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ ఆనంద్, ఒడ్డె రాజు ఉన్నారు.

బీసీలకు రాజ్యాధికారం బీజేపీతోనే సాధ్యం

- బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్
- అట్టహాసంగా దినేష్ కులాచారి నామినేషన్ ర్యాలీ



భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: రాష్ట్రంలో 52 శాతమున్న బీసీలకు రాజ్యాధికారం బీజేపీతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. శనివారం బీజేపీ నిజామాబాద్ రూరల్ అభ్యర్థి దినేష్ కులాచారి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి రాజేంద్రకుమార్‌కు అందజేశారు. కార్యక్రమానికి ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా మొదటి నుంచి బీజేపీ పట్టుకొమ్మలా ఉందన్నారు. ప్రధాని మోదీ పసుపు బోర్డు ప్రకటనతో ఈ ప్రాంతంలోని అన్ని నియోజకవర్గాల్లో బీజేపీపై విశ్వాసం పెరిగిందని, ఈసారి కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని రైతాంగం భావిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలో బీసీ, ఎస్సీని సీఎం చేసే అవకాశం ఏ పార్టీకి రాలేదని, 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ 52శాతమున్న బీసీలకు కనీస గౌరవం, గుర్తింపు ఇవ్వలేదన్నారు. ప్రాంతీయ పార్టీలైన టీడీపీ కుటుంబ పార్టీగా ఉందని, బీఆర్ఎస్ బతికున్నంత వరకూ సీఎం, పార్టీకి ఆ కుటుంబ సభ్యుల చేతిలోనే ఉంటుందని ఎద్దేవా చేశారు. బీసీని సీఎం చేస్తామని ప్రధాని మోదీ ప్రకటిస్తే.. రాహుల్‌గాంధీ వెకిలిగా మాట్లాడారని ఆరోపించారు. చాపకింద నీరులా బీజేపీ రాష్ట్రంలో, జిల్లాలో అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. అనంతరం మరో సెట్ నామినేషన్ కోసం దినేష్ కులాచారి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మాధవనగర్ కమ్మ సంఘం నుంచి రిటర్నింగ్ అధికారి కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య, పార్లమెంట్ కన్వీనర్ గద్దె భూమన్న, కొయ్యాడి రామకృష్ణ, జగన్ గౌడ్, కిషన్ నాయక్, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

జక్రాన్‌పల్లిలో కాంగ్రెస్..



జక్రాన్‌పల్లి: మండలంలోని జక్రాన్‌పల్లి, తొర్లికొండ గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రూరల్ ఎమ్మెల్యేగా భూపతిరెడ్డిని గెలిపించాలని కోరారు. మునిపల్లి సర్పంచ్ సాయరెడ్డి, నర్సారెడ్డి, చిన్నారెడ్డి, వసంత్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, వినోద్, నర్సారెడ్డి, కాట్‌పల్లి గంగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, నర్సారెడ్డి, నాగుల గోపి, రవి, ప్రణయ్, డేవిడ్, అక్బర్, రహమత్ అలీ పాల్గొన్నారు.

గుండారంలో బీఆర్ఎస్..



నిజామాబాద్‌రూరల్: మండలంలోని గుండారంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రూరల్ బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను మూడో సారి గెలిపించాలని కోరారు. సర్పంచ్ లక్ష్మణ్‌రావు, జెడ్పీటీసీ బొల్లెంక సుమలత, గోపాల్‌రెడ్డి, సింగిల్ విండో చెర్మన్ శ్రీధర్, ఎంపీటీసీ అంకాల గంగాధర్, మీసాల మధుకర్ రావు, ఒడ్డెన్న,పోతన్న, అరుణ్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో దీపావళి వేడుకలు



ఖలీల్‌వాడి: నగరంలోని మహాలక్ష్మీనగర్‌లోని రెయిన్‌బో స్కూల్, వినాయక్‌నగర్ శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో శుక్రవారం దీపావళి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. రెయిన్‌బో స్కూల్ ప్రిన్సిపాల్ కీర్తి, శ్రీచైతన్య టెక్నో ఏజీఎం జితేందర్, చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ విద్య, కోఆర్డినేటర్ నరేంద్ర, ప్రిన్సిపల్ రామకృష్ణ, డీన్ క్రాంతికుమార్ పాల్గొన్నారు.

ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలి



సిరికొండ: ప్రస్తుత సమాజంలో ప్రపంచంతో పోటీపడాలంటే విద్యార్థి దశ నుంచే ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలని జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు రావుట్ల నర్సయ్య తెలిపారు. జేవీవీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల ఏడు నుండి ఫిబ్రవరి 28వ తేది వరకు ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, ప్రజలు, ప్రగతి కోసం సైన్స్ అన్న నినాదాలతో నిర్వహిస్తున్న కార్యక్రమ పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. మండల కో ఆర్డినేటర్ సతీష్, గంగారెడ్డి, లింగం, సాహెబ్‌రావు, శంకర్, అనిల్ పాల్గొన్నారు.

పాటల సీడీ ఆవిష్కరణ



మోపాల్: బీఆర్ఎస్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌పై కోరి సత్యనారాయణ రచించిన పాటల సీడీని శుక్రవారం నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డితో కలిసి బాజిరెడ్డి గోవర్ధన్ తన నివాసంలో ఆవిష్కరించారు. పాటలను రచించిన సత్యనారాయణ, పాడిన దేవన్నను బాజిరెడ్డి గోవర్ధన్ అభినందించారు. మోపాల్ ఎంపీటీసీ ముత్తెన్న, నాయకులు జీవన్‌రెడ్డి, నవనీత్‌రెడ్డి, ప్రవీణ్, రాజన్న, పోశెట్టి పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,700	వెండి (కిలో)	75,000
22 క్యారెట్స్	56,887		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	50	గాజరుగడ్డ	40	60
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	35	50	దోసకాయ	15	30
దొండకాయ	15	30	ఆలుగడ్డ	18	30
బీర్నీసుకాయ	50	70	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	15	30	బీట్‌రూట్	30	60
పాలకూర	20	40	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మా ఊరి పొలిమేర-2(తెలుగు)-10.40
	జిగర్ తండ డబుల్‌ఎక్స్(తెలుగు)- 1.10, 7.20,10.30
	జపాన్(తెలుగు)- 4.20
స్క్రీన్-2	జపాన్(తెలుగు)-10.30
	మా ఊరి పొలిమేర-2= 1.40,7.20, 10.20
స్క్రీన్-3	జపాన్(తెలుగు)- 1.40,7.30
	ద మార్వెల్స్(ఇంగ్లీష్)- 4.40,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ద మార్వెల్స్(తెలుగు)-11.10,4.20
	ద మార్వెల్స్(ఇంగ్లీష్)- 1.45,6.55,9.30
స్క్రీన్-2	జపాన్(తెలుగు)-12.05,7.00
	జిగర్ తండ(తెలుగు)-3.25,10.20
స్క్రీన్-3	మా ఊరి పొలిమేర-2(తెలుగు)-1.40, 4.30,7.20,,10.10
స్క్రీన్-4	దీపావళి(తెలుగు)-4.25
	కోడా కోలా(తెలుగు)-7.10 9.50
దేవి	జపాన్(తెలుగు)
నటరాజ్	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు)
లలితామహల్	భగవంత్ కేసరి(తెలుగు)
విజయ్	జిగర్ తండ(తెలుగు)

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన కలిగోట్ క్రీడాకారులు



విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సంగీత

జక్రాన్‌పల్లి: మండలంలోని కలిగోట్ గ్రామానికి చెందిన అక్షర, భవ్య, పరిమళ, అక్షయ రాష్ట్ర స్థాయి అండర్-19 వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ యాదగిరి తెలిపారు. వీరు ఈ నెల 10 నుంచి 12 వరకు సిద్దిపేటలో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను సర్పంచ్ చేతన విజయ్ రెడ్డి, ఉపసర్పంచ్ నాయిక రాజు, ఎంపీటీసీలు జయ గిరిధర్‌గౌడ్, ఎస్ఎంసీ చైర్మన్ సత్యనారాయణ, వీడీసీ సభ్యులు అభినందించారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు..

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి)లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలకు చెందిన విద్యార్థినులు రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సంగీత శుక్రవారం తెలిపారు. సదాశివ్‌నగర్ మండలంలోని ఉప్పల్‌వాయి గురుకుల పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ఈనెల 10 నుంచి 12 వరకు మహబూనగర్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో కళాశాలకు చెందిన డి నవనీత, ఎం ప్రణీత, వి యశస్విని, బి వర్ష, జి మేఘన పాల్గొంటారని తెలిపారు. వీరిని ప్రిన్సిపాల్ సంగీత, ఫిజికల్ డైరెక్టర్ రాజారెడ్డి, పీఈటీ జ్యోత్స్న అభినందించారు.

వాలీబాల్ పోటీలకు..



నోమాన్

డిచ్‌పల్లి: సిద్దిపేట ఈ నెల 10, 11, 12 తేదీల్లో జరిగే అండర్ - 19 వాలీబాల్ పోటీలకు డిచ్‌పల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ఎండీ నోమాన్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ చంద్రవిట్టల్ తెలిపారు. విద్యార్థిని అధ్యాపకులు అభినందించారు.

బార్దాన్ కార్మికుల కూలి పెంచాలి



ఖలీల్‌వాడి: బార్దాన్ కార్మికుల కూలి పెంచి, ఇతర డిమాండ్లను పరిష్కరించాలని నిజామాబాద్ గన్ని బ్యాగ్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు నరసయ్యకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. బార్దాన్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు మల్యాల గోవర్దన్ మాట్లాడుతూ.. నగరంలో 3 వేలకు పైగా బార్దాన్ కార్మికులు పనిచేస్తున్నారు. కార్మికులు, గన్ని బ్యాగ్ యాజమాన్యాల మధ్య రెండేళ్లకు ఒకసారి కూలీరెట్ల ఒప్పందం జరుగుతుందన్నారు. నేటితో ఆ ఒప్పందం గడువు ముగియడంతో కూలీ రేట్లు పెంచాలని యాజమాన్యాలకు వినతి పత్రం అందజేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి పెంచి, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. దీపావళి అనంతరం చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించుకుందామని యాజమాన్యాల తరపున అధ్యక్షుడు నరసయ్య హామీ ఇచ్చారు. బార్దాన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు దాండే రాము, ప్రధాన కార్యదర్శి షేక్ ఇమామ్, గంగాధర్, కిషన్, అబ్దుల్, విజయ్, సురేష్ పాల్గొన్నారు.